ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 24.03.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాత్రమే తమ ప్రభుత్వం రద్దు చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తెలిపారు
2. ఈ రోజు అంతర్జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
3. నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్షాపత్రం లీకేజీ ఘటనపై విచారణ అనంతరం ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈ రోజు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

-------------------

**పంట రుణాలు:**

ఒకే ఏడాది 20 వేల కోట్ల రూపాయిల పంట ఋుణ మాఫీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శాసనసభలో వివిధ పద్దులపై చర్చ జరుగుతున్న సందర్భంలో మంత్రి

కలుగజేసుకుని ఈ విషయం చెప్పారు. కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలను తమ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. రైతు భరోసా పథకం కింద, 33 వేల కోట్ల రూపాయలను రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.

**(Soundbyte – తుమ్మల నాగేశ్వర రావు)**

అంతకు మూందు BJP సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ, పంట రుణాలు రైతులందరికీ మాఫీ కాలేదనీ, మిగిలిన రైతులకూ ఋణ మాఫీ చేయాలని సూచించారు. ఉదయం శాసన సభ సమావేశం అవుతూనే, BRS, BJP సభ్యులు ఈ విషయమై పంట ఋణ మాఫీని రైతులందరికీ అమలుచేయాలని కోరుతూ నిరశన వ్యక్తం చేశారు. BRS సభ్యులు నినాదాలు చేస్తూ, ప్ల కార్డులు చూపుతూ నిరసన వ్యక్తం చేశారు.

**MSL**

---------------------------

**పద్దులు:**

వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు గాను వివిధ శాఖల పద్దులపై శాసన సభ రెండో రోజు చర్చను చేపట్టింది. హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని BRS సభ్యులు KP వివేకానంద గౌడ్ కోరారు. మంత్రి వర్గంలో నగరానికి ప్రాతినిధ్యం లేదని, GHMC, HMDA లాంటి సంస్థలకు కేటాయించిన నిధులను సగం కూడా విడుదల చేయటం లేదనీ ఆరోపించారు. నగరంలో పదేళ్ల

తర్వాత విద్యుత్, తాగు నీటి సమస్య తలెత్తిందని ఆరోపించారు. తక్కువ ఖర్చుతో పోచమ్మ సాగర్ నుంచి నగరానికి నీటిని తరలించే పనిని అర్ధాంతరంగా, దూరంగా ఉన్న  మల్లన్న సాగర్ నుంచి నీటిని తరలించే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తోందనీ ఆయన ఆరోపించారు.

**MSL**

----------------

**పద్దులు యాడ్**

కాగా కాంగ్రెసు సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను ప్రత్యేక నిధులిచ్చి అభివృద్ధి చేయాలని కోరారు. భూములపై రాష్ట్రానికి రంగారెడ్డి జిల్లా నుంచే ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. నగరంలో చెరువులు, కూంతల లెక్క తేల్చాలని, మూసీ పునరుజ్జీవన పథకాన్ని వేగంగా అమలు చేయాలని కోరారు.

BJP సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ, అప్పుల భారాన్ని మోస్తూ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు.

**MSL**

------------------------

**క్షయ దినోత్సవం**

అంతర్జాతీయ క్షయ దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్షయ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన

పెంచడం, వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో నిక్షయ శిబిరాలను ఏర్పాటు చేసి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.

టీబీ ముక్త్ భారత్ ను నిర్వహించడంలో వనపర్తి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. వనపర్తి జిల్లాలో టీబీ నివారణ కోసం అమలు చేసిన కార్యక్రమాల గురించి జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ఆకాశవాణికి వివరించారు.

-------- **సౌండ్ బైట్** ---------------

టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

**డెస్క్, వనపర్తి, రాజన్న సిరిసిల్ల**

------------------------

**ప్రశ్నాపత్రాల లీకేజీ**

నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్షాపత్రం లీకేజీ ఘటనపై విచారణను జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ గోపాల్, డిపార్ట్మెంటల్ అధికారి రామ్మోహన్ రెడ్డిని విధుల నుంచి తొలగించారు. ఇన్విజిలేటర్ గా ఉన్న

టీజీటీ సుధారాణిని సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా ఈ ఘటనకు సంబంధించి నిన్న సాయంత్రం పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. శుక్రవారం నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎంఈవో ఫిర్యాదుపై ప్రాథమికంగా 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**పిటిసి, నల్లగొండ జిల్లా, డెస్క్**

--------------------------

**ఎమ్మెల్సీ ఎన్నికలు**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ ఈ రోజు విడుదలైంది. దీనికి సంబంధించి మార్చి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 23న ఎన్నికలు నిర్వహిస్తారు. శాసనమండలి సభ్యుడు ఎంఎస్ ప్రభాకర్ రావు పదవీ కాలం మే 1తో ముగుస్తున్న నేపథ్యంలో ఈ నోటిఫికేషన్ వెలువడింది.

**డెస్క్**

--------------------------

**శ్రీరామనవమి**

ఏప్రిల్ 6న భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాడ వీధుల విస్తరణకు అవసరమైన సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియను మూడు

రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. స్వామివారి కళ్యాణం రోజునే ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడ వీధుల పనుల విస్తరణ పనులను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

**PTC-B.KGM**

---------------------------

**బర్డ్ ఫ్లూ**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి విస్తరించకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 200 కోళ్ల ఫారాలు ఉన్నాయి. ఈ నెల మొదటివారంలో నల్గొండ జిల్లాలోని చిట్యాలలోని ఒక కోళ్లఫారంలో బర్డ్ ఫ్లూ తొలి కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి నల్గొండ జిల్లా ఫశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు రమేష్ ఆకాశవాణికి వివరిస్తూ..

**-------------- సౌండ్ బైట్ --------------**

**పిటిసి, నల్లగొండ జిల్లా**

-----------------------

**వాతావరణం**

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. చత్తీస్ ఘడ్ నుంచి మహారాష్ట్ర వరకు

ఆవరించిన ద్రోణి ప్రభావంతో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రంగారెడ్డి, హైదరాబాద్, జనగామ, సిద్ధిపేట, ములుగు, వరంగల్ సహా 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల ప్రభావంతో ఈ రోజు, రేపు పగటి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వెల్లడించింది.

**డెస్క్**

---------------------

**ఇఫ్తార్ విందు**

రంజాన్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వం తరఫున నిన్న రాత్రి ఇఫ్తార్ విందులు నిర్వహించారు.

కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్త గూడెంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల ప్రజలు సామరస్యంతో మెలగాలని ఆకాంక్షించారు.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విందుకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

**భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, కామారెడ్డి**

--------------------

**ఐపీఎల్**

ఐపీఎల్ టీ20లో భాగంగా ఈరోజు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది. విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ స్టేడియంలో రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్ ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మరో మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ ను 44 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

-----------------------

**డీఈఈసెట్ దరఖాస్తులు**

రెండేళ్ల D.Ed కోర్సులో ప్రవేశానికి నిర్వహించే DEE సెట్‌కు ఈ రోజు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇంటర్ పాసైన విద్యార్థులు మే 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 25న ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.

సకాలంలో కౌన్సెలింగ్ పూర్తి చేసి వీలైనంత త్వరగా తరగతులను ప్రారంభించే ఉద్దేశంతో విద్యాశాఖ రెండు నెలల ముందుగానే ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే RJC సెట్ కు కూడా ఈ రోజు నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తారు.

**డెస్క్**

-------------------

**పన్నులు**

పన్నులు చెల్లించని వారి ఆస్తులు జప్తు చేస్తామని గ్రేటర్ వరంగల్ కమీషనర్ హెచ్చరించారు. గ్రేటర్ వరంగల్ లో పన్నుల చెల్లింపుల తీరును వరంగల్ నగర కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి 11 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సహకరించి నిర్దిష్ట గడువులోగా పన్నులు చెల్లించాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు.

**పీటీసీ వరంగల్**

-----------------------

**డీలిమిటేషన్:**

నియోయజక వర్గాల పునర్విభజన కు సంబంధించి ప్రభుత్వం ఈ రోజు శాసనసభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈ విషయమై ఇప్పటికే సూచన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా పునర్విభజన ఉండాలని ఆయన తమ పైఖరిని సూచీంచారు. కాగా, ఈ మేరకు శాసనా సభ అజెండా లో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని సభ మూందుకు తెస్తున్నట్లు ప్రస్తావించటం గమనార్హం .

**MSL**

----------------------